## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:104 | సోమవారం నవంబర్ 10 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మోదీ సభకు హాజరైన విద్యార్థులకు అదనపు మార్కులు.. ఫ్యాక్ట్ చెక్‌లో ఏం తేలిందంటే?






ఉత్తరాఖండ్‌లోని దేవ్ భూమి యూనివర్సిటీ లో ఆదివారం జరగనున్న కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ఆ సభకు హాజరైన విద్యార్థులకు పరీక్షల్లో అదనంగా 50 అంతర్గత మార్కులు వేస్తామని యూనివర్సిటీ జారీ చేసినట్లుగా ఉన్న ఓ నోటీసు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అందులో దేవ్ భూమి ఉత్తరాఖండ్ విశ్వవిద్యాలయానికి చెందిన అన్ని విభాగాల విద్యార్థులు ప్రధాని కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని..దీనిని భారతీయ జ్ఞాన పరంపర (భారతీయ జ్ఞాన వ్యవస్థ) కోర్సు కింద పరిగణిస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులకు 50 అంతర్గత మార్కులు కేటాయిస్తామని వెల్లడించారు.

పేజి 2లో ▶

## ఓట్ల చోరీని అడ్డుకుంటే.. బిహార్‌లో మాదే అధికారం:



భాజపా, ఆరెస్సెస్‌లు దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.

2లో

## ఆడ్వాణీపై శశిథరూర్ ప్రశంసలు



మోదీ సర్కారు అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ . తాజాగా భాజపా సీనియర్ నేత ఆడ్వాణీని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.
రాజకీయ నాయకుడిగా ఆడ్వాణీ దేశానికి ఎంతో సేవ చేశారని..జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ మాదిరిగా ఒక్క సంఘటన ఆధారంగా దశాబ్దాలుగా ఆయన చేసిన ప్రజా సేవను అంచనా వేయకూదని థరూర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.
"ఆడ్వాణీ దేశ ప్రజలకు చేసిన సుదీర్ఘ సేవను ఒకే ఒక్క కారణం చూపించి తగ్గించడం అన్యాయం. నెహ్రూ రాజకీయ జీవితాన్ని చైనా ఎదురుదెబ్బ ద్వారా ఇందిరా గాంధీ రాజకీయ జీవితాన్ని ఆమె విధించిన అత్యవసర పరిస్థితి ద్వారా మాత్రమే నిర్వచించలేనట్లే, ఆడ్వాణీకి కూడా అదే న్యాయం వర్తిస్తుంది" అని థరూర్ పేర్కొన్నారు.

పేజి 2లో ▶

# ఆరోగ్యం లేకుంటే ఎన్ని ఆస్తులున్నా నిరుపయోగమే: సీఎం చంద్రబాబు




- ఆరోగ్యమే ప్రధానం: సంపద, బంగ్లాలు, కార్లు, హోదా ఎన్ని ఉన్నా... మంచి ఆరోగ్యం లేకపోతే నిరుపయోగం అని, అనారోగ్యమే నిజమైన పేదరికం అని సీఎం చంద్రబాబు తెలిపారు.
- సంజీవని ప్రాజెక్టు: ప్రపంచంలో ఆరోగ్యానికి సంబంధించిన నాలెడ్జ్ ఎక్కడ ఉన్నా... రోగి ఇంటి వద్దే వైద్యం అందించేలా 'సంజీవని ప్రాజెక్టు' పనిచేయబోతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు.
- హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్: రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది హెల్త్ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు.

గుంటూరు: ప్రపంచంలో ఆరోగ్యానికి సంబంధించిన నాలెడ్జ్ ఎక్కడ ఉన్నా .. రోగి ఇంటి వద్దే వైద్యం అందించేలా 'సంజీవని ప్రాజెక్టు' పనిచేయబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో శంకర ఐ ఆసుపత్రి భవనాన్ని సీఎం ప్రారంభించారు. "రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది హెల్త్ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి.. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాం. రాబోయే రోజుల్లో.. ఆరోగ్యం విషయంలో ప్రపంచానికి ఏపీ ఒక రోల్ మోడల్‌గా ఉంటుంది. సంపద, బంగ్లాలు, కార్లు, హోదా ఎన్ని ఉన్నా.. మంచి ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. అనారోగ్యమే నిజమైన పేదరికం. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు శంకర్ ఐ ఆసుపత్రి చేస్తున్న కృషిని అభినందిస్తున్నా.
శంకర ఐ ఫౌండేషన్ సేవలు బాగున్నాయి. నేపాల్, కాంబోడియా, నైజీరియాలోనూ శంకర ఐ ఆసుపత్రులు ఉన్నాయి. కంచి పీఠం పిలుపునిస్తే అనేకమంది దాతలు స్పందిస్తారు. రెయిన్‌బో కార్యక్రమం ద్వారా పిల్లల కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టారు. ఇప్పటి వరకు 32వేల వైద్య శిబిరాలు నిర్వహించి.. దాదాపు 30లక్షల మందికి కంటి శస్త్రచికిత్సలు చేశారు. రోజుకు 750 మందికి కంటి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. శంకర ఐ ఆసుపత్రిని ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. హిందూ ధర్మ పరిరక్షణకు కంచి మఠం అనేక కార్యక్రమాలు చేస్తోంది. పూరి, శృంగేరిలో పీఠాలు స్థాపించి హిందూ ధర్మాన్ని రక్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

పేజి 2లో ▶

# రాసిపెట్టుకోండి..

## 2034 వరకూ మాదే అధికారం:

## 'మీట్ ది ప్రెస్'లో సీఎం రేవంత్



- జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది.
- నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం కీలకమైంది.
- వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకం.
- గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలే హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని తెలిపారు.
- గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి.

హైదరాబాద్: రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.
"జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి.

పేజి 2లో ▶

## ఇన్నాళ్లూ సీఎం రేసులో ఒక్కరే.. ఇప్పుడు ఇద్దరు: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



2లో

## రామచంద్రాపురంలో బాలిక మృతి ఘటన.. వీడిన మిస్టరీ!



2లో

## ఏపీలో జరిగిన దాన్ని దృష్టిలో ఉంచుకుని బిహార్ యువత మేల్కోవాలి: మంత్రి నారా లోకేశ్



- బిహార్ యువతకు పిలుపు: ఏపీలో గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని బిహార్ యువత మేల్కోవాలి అని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.
- ఎన్డీయేను గెలిపించాలని విజ్ఞప్తి: బిహార్ అభివృద్ధి కోసం మరోసారి ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఆయన కోరారు.
- బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి.
- నీతీశ్ సర్కార్‌కు ముందు బిహార్‌లో జంగిల్‌రాజ్ ఉండేదని పేర్కొన్నారు.

పట్నా: బిహార్ అభివృద్ధి కోసం మరోసారి ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిహార్ వెళ్లిన ఆయన.. పట్నాలో మీడియా సమావేశం నిర్వహించారు."బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. నీతీశ్ సర్కార్‌కు ముందు బిహార్‌లో జంగిల్‌రాజ్ ఉండేది. ప్రస్తుతం అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. పట్నాలో పారిశ్రామికవేత్తలతోనూ మాట్లాడాను. ఇక్కడి అభివృద్ధి పనులు, ప్రభుత్వ విధానంపై సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో అత్యధికంగా బిహార్‌కు నిధులు కేటాయించారు. బిహార్ తర్వాత ఏపీకి బడ్జెట్‌లో అధిక నిధులు ఇచ్చారు. రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉండటమే ఇందుకు కారణం. పరిశ్రమల రాకతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం మార్చడం సరికాదు. ప్రభుత్వం మారితే నష్టం జరుగుతుంది.



## కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్



పలమనేరు: చిత్తూరు జిల్లాలో కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. పలమనేరు మండలం ముసలిమడుగులో 20 ఎకరాల్లో దీన్ని ఏర్పాటు చేశారు. కర్ణాటక నుంచి 4 కుంకీ ఏనుగులను తెచ్చినట్లు పవన్ కల్యాణ్‌కు అధికారులు తెలిపారు. వీటి ద్వారా జనావాసాలు, పొలాల్లోకి వచ్చే అడవి ఏనుగులను ఎలా కట్టడి చేస్తారో వివరించారు. కుంకీ ఏనుగుల విన్యాసాలను పవన్ కల్యాణ్ తిలకించారు. వాటికి ఆహారం తినిపించారు.

## సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలి :ఆర్. మధుసూదన్ రెడ్డి.

### - గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి,స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

### - మణుగూరు - బీటీపీఎస్ వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

**మణుగూరు, నవంబర్ 9,జనసముద్రం న్యూస్.**





బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని, నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సమస్యలను పరిష్కరించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు రోడ్డు తక్షణమే నిర్మాణం చేయాలని, దుమ్ము, ధూళి నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కి, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంద )మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు కోల్పోయి, ఉపాధి కోల్పోయి, దుమ్ము, ధూళితో ఇబ్బంది పడుతూ అనారోగ్యాల పాలు అవుతుంటే, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులతోటి నిర్వాసిత గ్రామాల సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా నిర్వాసిత గ్రామాల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ సిఎస్ఆర్ నిధులు బయట ప్రాంతాలకు తరలించడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్వాసిత గ్రామాల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)నాయకులు చెట్టుపెల్లి. నాగేశ్వరరావు, పి. సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన బొక్క జైపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.09)జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడెం గ్రామానికి చెందిన మారబోయిన అఖిల - సురేష్ ల బీబీనగర్ మండల కేంద్రంలోని నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బొక్క జైపాల్ రెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గృహప్రవేశ వేడుకల్లో బీబీనగర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,ఎలిమినేటి సుమన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల రామారావు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల ప్రభాకర్,ఆల్వాల కాటం గౌడ్,మారబోయిన జంగయ్య,మారబోయిన నరసింహ,పరిగె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు హాజరైన విద్యార్థులకు అదనపు మార్కులు..

మొదటి పేజీ తరువాయి

దేవ్ భూమి యూనివర్సిటీలో నేడు జరగనున్న మోదీ కార్యక్రమంపై జరుగుతున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. ఈ అంశంపై సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వార్తలు తప్పని స్పష్టంచేసింది. దీనికి సంబంధించి యూనివర్సిటీ యాజమాన్యం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో పేర్కొంది. ఈ ప్రచారాలపై విశ్వవిద్యాలయం కూడా స్పందిస్తూ.. తమ యూనివర్సిటీ పేరిట జరుగుతున్న ప్రచారం నకిలీదని తేల్చిచెప్పింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న నోటీసుపై సంబంధిత అధికారి సంతకం లేదని.. ఇటువంటి ప్రచారాలను ప్రజలు విశ్వసించవద్దని కోరింది. తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న ఖాతాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సుభాషిత్ గోస్వామి వెల్లడించారు.

## ఓట్ల చోరీని అడ్డుకుంటే.. బిహార్‌లో మాదే అధికారం:

మొదటి పేజీ తరువాయి

భాజపా, ఆరెస్సెస్‌లు దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఇండియా' కూటమి మాత్రం దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తోందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కిషన్‌గంజ్‌లో నిర్వహించిన సభలో ఈమేరకు ప్రసంగించారు. రాష్ట్రంలో ఓట్ల చోరీని అడ్డుకుంటే.. 100 శాతం 'ఇండియా' కూటమిదే అధికారమని పేర్కొన్నారు.

"కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీపై ఆధారాలు చూపించాం. కానీ.. ప్రధాని మోదీ , కేంద్ర మంత్రి అమిత్ షా , సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లు సమాధానం ఇవ్వలేక పోయారు. ఎందుకంటే.. వాస్తవాలన్నీ ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చాయి. మోదీ, అమిత్ షాలు దేశంలో ఎక్కడికెళ్లినా.. చివరకు 'ఓట్ల చోరీ' విషయంలో దొరికిపోతారు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఓట్ల చోరీని అడ్డుకుంటే బిహార్‌లో 'ఇండియా' కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. దీని కోసం యువత, రైతులు, కార్మికులంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మరి గతంలో ఆరెస్సెస్‌ను ఎలా నిషేధించారు..?: మోహన్ భాగవత్

"దేశంలో ప్రధాని మోదీ, బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ ఉపాధిని నాశనం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కోరుకోవడం లేదు. స్థానికంగా అనేక పంటలు పండుతాయి. కానీ, 20 ఏళ్లలో ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయలేదు. ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడితేనే కదా.. వారి అవసరాలు తెలుసుకునేది" అని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలో (%దీఅష్ఘుతీ చీవఙం%) విద్యారంగాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

## ఆడ్వాణీపై శశిథరూర్ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

శనివారం ఆడ్వాణీ 98వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ థరూర్ ఈ పోస్టు చేశారు. ఆడ్వాణీని ప్రశంసిస్తూ..థరూర్ చేసిన పోస్టుపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

ఆడ్వాణీకి మోదీ జన్మదిన శుభాకాంక్షలు

శశిథరూర్ కొంత కాలంగా మోదీ సర్కారుకు, కేంద్ర ప్రభేత్వానికి అనుకూల వ్యాఖ్యలు చేస్తుండడంతో సొంత పార్టీ నేతలు ఆయనను వ్యతిరేకిస్తున్నారు. ఈక్రమంలో ఆయన భాజపా లో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాగా ఈ వార్తలను థరూర్ పలుమార్లు కొట్టిపడేశారు. తాను ఎప్పటికీ కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.

## రామచంద్రాపురంలో బాలిక మృతి ఘటన.. వీడిన మిస్టరీ!

మొదటి పేజీ తరువాయి

రామచంద్రాపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రాపురంలో బాలిక మృతి ఘటనలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ నెల 4న ఫ్యాన్‌కు వేలాడుతూ బాలిక మృతదేహం కనిపించింది. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. బాలికను హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మిస్టరీగా మారిన ఈ కేసును పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాహుల్ మీనా మీడియాకు వెల్లడించారు.

## రాసిపెట్టుకోండి.. 2034 వరకూ మాదే అధికారం: 'మీట్ ది ప్రెస్'లో సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు తమదైన ముద్ర వేశారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయి.

**అన్ని రంగాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలం..**

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్-ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు.

**కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతివ్వలేదు**

కేటీఆర్ జీవితంలోనే అధికారం అనే రేఖ లేదు. కుమారుడి విషయంలో కేసీఆర్ ధ్రుతరాష్ట్రుడిలా మారారు. కేటీఆర్ దశే బాగాలేకపోతే కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ఏం లాభం? కేటీఆర్ ఎన్నికల ప్రచారం పుష్ప సినిమాలో శ్రీలీల ఐటమ్‌సాంగ్‌ను గుర్తుకు తెస్తోంది. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్ని కూడా నేను రద్దు చేయలేదు. వాటిని కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్తపథకాలు తీసుకొచ్చాను. ఎస్సీ వర్గీకరణపై ఎవరూ చేయని సాహసం చేశాను. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపాను. దేశంలో ఎవరూ చేయని కులగణనను రాష్ట్రంలో చేసి చూపించాను. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించాను. మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక ఎన్నికల హామీలు నెరవేర్చాను.

**భాజపాకు డిపాజిట్ వస్తే దేశం మొత్తం గెలిచినట్లే**

రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు గుజరాత్ తరలి వెళ్లేందుకు భాజపా నేతలు కృషి చేస్తున్నారు. సెమీ కండక్టర్ల కంపెనీ ఆ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి యత్నిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాది ఫెవికాల్ బంధం. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించాం. ఇప్పటి వరకు విచారణ ఎందుకు ప్రారంభించలేదు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ తెచ్చుకుంటే భాజపా దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి.. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది"అని రేవంత్ అన్నారు.

## ఇన్నాళ్లూ సీఎం రేసులో ఒక్కరే.. ఇప్పుడు ఇద్దరు: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దగ్గరివాళ్లు చెప్పినా వినే పరిస్థితిలో సీఎం రేవంత్‌రెడ్డి లేరని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ప్రశ్నిస్తే పాలన మీరే చేయండంటూ ఎదురుదాడికి దిగుతున్నారని, అలాంటప్పుడు అధికారం నుంచి దిగిపోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి కంటే ఎవరైనా బాగానే పాలన చేస్తారని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో నిర్మాణ రంగాన్ని ఖతం చేశారని విమర్శించారు. బయటివాళ్లకు అధికారం ఇవ్వాల్సిన అవసరం లేదని, పార్టీలో ఉన్న వ్యక్తులకే ఇవ్వొచ్చని వ్యాఖ్యానించారు. నిన్నటిదాకా భట్టి విక్రమార్క మాత్రమే సీఎం రేసులో ఉండేవారని, ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా పోటీలో ఉన్నారని అన్నారు. ఆదివారం జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. " సర్పంచ్ ఎన్నికలకు తిరిగినట్లు రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ సందుసందుకు తిరిగారు. ప్రెస్‌క్లబ్ పబ్‌లా కనిపిస్తోందని.. స్టార్ హోటల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టారు. రూ.3 వేల కోట్లతో ఉస్మానియా, 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మాణం, ఆర్టీసీకి రూ.7వేల కోట్ల లాభం తెచ్చినట్లు చెప్పుకొన్నారు. 20వేల నోటిఫికేషన్లు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అసలు ఒక్క నోటిఫికేషన్ అయినా వచ్చిందా? నిరుద్యోగులు జూబ్లీహిల్స్‌లో నామినేషన్ వేసి కాంగ్రెస్‌ను ఓడించాలని తిరుగుతున్నారు. పీజేఆర్‌ను చంపిందే కాంగ్రెస్ పార్టీ. రాజకీయాల్లో ఆయన కుటుంబానికి స్థానం లేకుండా చేసింది రేవంత్ రెడ్డి. 2004 నుంచి 2014 వరకు స్వర్ణయుగం అన్నారు. మీ జిల్లాలో కూడా ఆకలిచావులు ఉన్నాయి కదా" అని జగదీశ్‌రెడ్డి అన్నారు.

# చిన్న వెంకన్న ఆలయంలో ఈవో రూటే వేరు ?




**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ నవంబర్ 9**





ద్వారకాతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సిఆర్ఓ ఆఫీస్ లో ఎం ఆర్ పుస్తకా ల లో పేజీలు చింపిన విషయంపై అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు,ఇది తెలిసిన విషయమే ? ఎంక్వైరీ అయినా గాని గాలికి వదిలేసిన వైనం! అసలు ఆలయం ఈవో ఎంత బాధ్యతగా వ్యవహరించాలి! అని భక్తులు అసలు నేరస్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోపోవటం కొన్ని అనుమానాలు దారితీస్తున్నాయి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి అన్నవరం, సింహాచలం విజయవాడ అన్ని దేవాలయాలపై దృష్టి పెట్టుతున్నారు, ద్వారకాతిరుమల దేవాలయం మీద ఎందుకు ఎంక్వయిరీలు చేయట్లేదు దృష్టి పెట్టట్లేదు అనిభక్తులు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్ర దేవాలయాల్లో పనిచేసే ఉద్యోగస్తులు ఏ తప్పు చేసినా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు ఇక్కడ శిక్షలు ఉండవు ఉండేది ముడుపులే దీనిపై ఎండోమెంట్ కమిషనర్ వారికి, కొంతమంది ఉద్యోగస్తులు కొన్ని విషయాల పై అర్జీల రూపంలో ఇచ్చినా! కమిషనర్ వారు ఆర్డర్ ఇచ్చినా! ఇక్కడ పక్కదారిని పెడతారు కమిషనర్ వారు ఏ ఫైల్ పంపించమన్నా ఇక్కడ పట్టించుకోని ఆలయ ఈవో మూర్తి ప్రస్తుతం ఆలయం అధికారులు బిజీగా ఉన్నారు , ఎం ఆర్ బుక్కులు విషయంపై వాటి మీద వచ్చిన ముడుపులపై బిజీగా ఉన్నట్టు ఆరోపణలు, అని గ్రామస్తులు ఈ ఆలయంలోతప్పుడు పనులు చేసిన వారికీ ఉన్న ప్రోత్సాహం మంచిగా ఉండే వారికీ లేదని ఈదేవస్థానం అధికారులు మరోసారి నిరూపించారు గ్రంథాలయం లో పనిచేసే ఒక లేడీపెర్మనెంట్ఉద్యోగస్తురాలు వారి బంధువులు కు అనారోగ్యం అని తన బంధువులు అయిన సూపరింటెండెంట్ వారికీ మౌఖికంగా ఫోన్ ద్వారా చెప్పితన డ్యూటీ తాళాలు డార్మిటరీలో పని చేసే వారికీ అప్పగించి ఆ తాళాలు పోగొట్టిన వారిపై చర్యలు శున్యం తన డ్యూటీ కి అంతరాయం లేకుండా విధులు నిర్వహించే వారి వద్ద నుండి తనను నమ్మించి ఆ తాళలు తీసుకునిఆ వ్యక్తిపై క్రమశిక్షణ చర్యలా సి. ఆర్. వో. ఆఫీస్ లో ఏం. బుక్ లో పేజీలు చింపి ఆర్థిక నేరం చేసిన వారిపై ఏమి చర్యలు తీసుకున్నారు ఈ ఆలయఅధికారులుదేవాయం మొత్తం ఒకవ్యక్తి కి దాసోహం అయిపోయారు. ఈ. వోకూడా ఆ వ్యక్తి చెప్పినట్టేచేస్తున్నారని అతనికి ఎదురు చెప్పే ధైర్యం లేదు అని అందరూ కూడా చెవులు కొరుక్కుంటున్నారని వినికిడిఈ దేవాలయం లో ప్రతి సెక్షన్ లో కూడా జరగని అవినీతిఅంటూ లేదుఏ పని అయినా డబ్బులు ఇస్తే చాలు ఈ అధికారులకు డబ్బులు ఇవ్వని వారినిఅన్ని రకాలుగా హింస పెడతారు ఆర్థిక నేరస్తులు కుమాత్రం పెద్ద పీట వేస్తారు,


ఈవో సత్యనారాయణమూర్తి

# వెంకమ్మ పేరంటాలమ్మ దేవాలయం చైర్మన్‌గా పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) బాధ్యతల స్వీకరణ: ఉల్లాసంగా జరిగిన కార్యక్రమం.





**రామవరప్పాడు : నవంబర్ 9 ( జనసముద్రం న్యూస్ )**
రామవరప్పాడు వెంకమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం కొత్త ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డ్) చైర్మన్‌గా పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఈ రోజు అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు.ఆయన సామాజిక సేవకు గుర్తింపుగా ఈ పదవి దక్కింది.స్థానిక నాయకులు,అనుచరులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరైన ఈ కార్యక్రమం అంబరాన్నంటింది. అలంకరించారు.

## యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా...

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం యొక్క ప్రముఖ నాయకులు, యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో జరిగింది. ప్రమాణస్వీకారం అనంతరం,చంటి వెంకట్రావు తో పాటు వేదికపై కనిపించారు.

యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ,పట్టపు వెంకటేశ్వరరావు ఆలయ అభివృద్ధికి కృషి చేయగల సామర్థ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.దేవాలయ పరిపాలనలో చంటి సేవానిరతి,నిబద్ధత మనకు ఎంతో అవసరం. ఆయన ధర్మకర్తల మండలిని ముందుకు నడిపి,భక్తులకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తారని ఆశిస్తున్నాను,అని పేర్కొన్నారు.

## చైర్మన్ చంటి లక్ష్యం: భక్తుల సంతృప్తియే ముఖ్యం

చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం,పట్టపు వెంకటేశ్వరరావు (చంటి)సభనుద్దేశించి ప్రసంగించారు. అమ్మవారి ఆశీస్సులతో,నాయకుల సహకారంతో ఈ బాధ్యతను స్వీకరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ తల్లి సేవలో పాలుపంచుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా లక్ష్యం ఒక్కటే, భక్తులు ఆలయాన్ని సందర్శించినప్పుడు సంతృప్తిగా,సంతోషంగా తిరిగి వెళ్లాలి. ఈ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి,పవిత్రతను కాపాడతాను,అని హామీ ఇచ్చారు.
ఆలయానికి ఆదాయాన్ని పెంచడం, అన్నదానం వంటి కార్యక్రమాలను విస్తరించడం,పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తానని తెలిపారు.

## ఘన సన్మానాలు, శుభాకాంక్షలు

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ని శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి వారి పేటతూళి మహోత్సవం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు నవంబర్:09**
తూర్పుగోదావరిజిల్లా, అనపర్తినియోజకవర్గం,బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధిలో వేంచేసిఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి పేటతూళి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 9గంటలకి శ్రీ అయ్యప్పస్వామి వారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తుల కోలాహలం మధ్య స్వాములు దేవతామూర్తుల వేషధారణలతో బాజా భజింత్రులుతో, వేదమంత్రాలుతో,స్వామివారి నామస్మరణతో గ్రామం అంతా భక్తిపరవశ్యంలో పులకించింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి గురుస్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఆదివారం రోజున మాలదరించిన స్వాములు అందరితో కలిసి స్వామి వారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించడం అనేక సంవత్సరాలు గా ఆనవాయితీగా వస్తుంది ఆ ఆనవాయితీని కొనసాగిస్తున్నాం అని ఈ



కార్యక్రమంని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తాము అని స్వామి వారి ఉత్సవ విగ్రహాము ప్రతి వీధిలోకి తీసికువెళ్లి ప్రజలు అందరికి స్వామివారి ఉత్సవమూర్తిని దర్శన భాగ్యం కలిపించాలి అనే ఉదేశ్యం తో
స్వామివారి ఉత్సవ విగ్రహాము ఊరేగింపు చేయడం జరుగుతుంది.
అలాగే పేటతూళి యొక్క విశిష్టత గురించి చెప్పాలంటే శ్రీ అయ్యప్పస్వామి వారి మాలధరించిన స్వాములు 41 రోజు దీక్షచేసి ఇరుముడి కట్టుకుని శబరిమలై వెళతారు అక్కడ మార్గమధ్యలో ఏరిమెలి అనే ప్రాంతంలో స్వాములు అందరూ రంగులు పూసుకుని మేళతాలలు తో వేషధారణలతో పేటతూళి ఆడతారు.
కానీ మాలధరించిన స్వాములు అందరూ వారి వారి ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా లేక వేరే కారణాలు వల్ల కానీ శబరిమలై వెళ్లలేక ద్వారపూడిలో శ్రీ అయ్యప్పస్వామి వారికి ఇరుముడి ఇవ్వడం జరుగుతుంది.కానీ అప్పుడు పేటతూళిఆడడం కుదరదు.
అందువలన ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండకుండా స్వాములు దీక్ష పూర్తిఅయిన తరువాత శబరిమలై వెళ్లిన ద్వారపూడి వెళ్లిన ఇరుముడి ఇచ్చిన ఇబ్బంది లేకుండా గ్రామాల్లో పేటతూళి కార్యక్రమాలు నిర్వహించడం మొదలుపెట్టారు అని ఆయన తెలియజేసారు..

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 25వ రోజు కీర్తిశేషులు కొవ్వూరి ధర్మారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు చేతులమీదుగా స్వాములకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలునవంబర్:09**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 25వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు కొవ్వూరి ధర్మారెడ్డి జ్ఞాపకార్ధం వారి భార్య జయ పణిశ్రీ వారి కుమార్తెలు 1. శ్రీదేవి ఉమ,2.



లాస్య వర్షిణి,ధర్మారెడ్డి తల్లిదండ్రులు కొవ్వూరి వెంకటరెడ్డి (ఆర్.టి.సి.వెంకటరెడ్డి)శ్రీమతి సుశీల దంపతులు మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు.
అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని

# , చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 09**
.
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు శ్రీమతి బి. శ్రీలత మార్గదర్శకత్వంలో, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్మెంట్), ఏలూరు శ్రీ కె.వి.ఎన్. ప్రభు కుమార్, మరియు జిల్లా ప్రొహిబిషన ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా ఏ. ఆవులయ్య పర్యవేక్షణలో, చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. అశోక్ మరియు సిబ్బంది సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు.దాడుల సందర్భంగా, లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన చిన్నం నాగమణి అనే మహిళను (04) బీరు సీసాలతో అదుపులోకి తీసుకుని, కె. గోకవరం గ్రామంలో కూడా అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు జరిపినప్పటికీ, ఎటువంటి మద్యం



విక్రయాలు గుర్తించబడలేదు.
అలాగే, లింగపాలెం మండలం పరిధిలోని అన్ని లైసెన్సు కలిగిన మద్యం దుకాణాలను పరిశీలించి, సంబంధిత షాప్ యజమానులకు ఎక్సైజ్ శాఖ నియమావళి ప్రకారం వ్యాపారం నిర్వహించాలని, అన్ని మద్యం సీసాలను "ఏ.పీ. ఎక్సైజ్ సురక్షా" యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచనలను చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ. పి. అశోక్ తెలిపారు

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు జాండ్రపల్లి విద్యార్థిని గౌతమి ఎంపిక

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 9**
లక్కిరెడ్డిపల్లి మండలం జాండ్రపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సి. గౌతమి శనివారం కడప పట్టణంలోని మునిసిపల్ గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయింది.



ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వరయ్య విద్యార్థిని గౌతమిని మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు చక్రపాణి ని అభినందించారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తెలిపారు.

## పశువుల వెంకటరమణ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు పోలి రెడ్డి సుబ్బారెడ్డి,మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 9**
లక్కిరెడ్డి పల్లె మండలం కుర్నూతల పంచాయతీ ఎగువడ్డేపల్లె కు చెందిన పసుపుల వెంకటరమణ(టిడిపి వీర అభిమాని) గుండె పోటు తో మరణించిన విషయం తెలిసి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు,మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి,మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,బడుగు వాసు,అజంతుల్లా,గురుమూర్తి,మాజీ డీలర్ వెంకటేష్, ధర్మారెడ్డి, పసుపుల వెంకట రమణ,ఆవులకుంట వెంకటరమణ,వేముల మల్లికార్జున,పవన్ కుమార్ యాదవ్, రేపన వెంకట రమణ, కటగాని రమణ, మనపాటి రమణ, పసుపుల యోగాంజినేయులు తదితరులు నివాళులు అర్పించారు




# దస్తగిరి మనవరాలు వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ నవంబర్ 9**
లక్కిరెడ్డిపల్లె టౌన్ ఎంపిటిసి దస్తగిరి మనుమరాలు, మైనారిటీ నాయకుడు జాకీర్ కుమార్తె వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడికోట శ్రీకాంత్ రెడ్డి. ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డయ్య, కో ఆప్షన్ సయ్యద్ అమీర్, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి,జనార్దన్ రెడ్డి, ఎంపిటిసిలు శంకర్ నాయుడు,జగన్ మోహన్ రెడ్డి, నాయకులు ఛాన్ బాష, మాజీ ఎంపిటిసి శివారెడ్డి, లక్ష్మి రెడ్డి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సర్పచ్ నారాయణ రాజు ని పరామర్శించిన టీడిపి నాయకులు పోలి రెడ్డి సుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ నవంబర్ 9**



లక్కిరెడ్డి పల్లె మండలం కుర్నూతల పంచాయతీ వెంకట రాజుగారిపల్లి కు చెందిన మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు నారాయణ రాజు అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలిసి వారి స్వగృహం వెళ్ళి పరామర్శించి త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని టిడిపి నాయకులు మాజీ డిసిసి చైర్మన్ పోలి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి, బడుగు వాసుదేవ, పోలి రెడ్డి దేవ ప్రకాశ్ రెడ్డి,వెంకటేష్, గురుమూర్తి, ధర్మారెడ్డి,జొన్న శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం తీసుకోండి : యార్లగడ్డ

గన్నవరం : నియోజకవర్గ ఇన్చార్జ్

జనసముద్రం ప్రతినిధి సురేష్





దాతల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని వెంకమ్మ పేరంటాల అమ్మవారి ఆలయానికి నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు చైర్మన్ పట్టపు వెంకటేశ్వరావుతోపాటు మరో 10 మంది కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన నాయకులు అందరూ చైర్మన్ పదవికి వెంకటేశ్వరరావు పేరును సూచించారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నూతన పాలకవర్గ సభ్యులను కోరారు. ఆలయ ఆవరణలో పాదరక్షలు విడిచిపెట్టడం క్షమార్హం కాదన్నారు. తక్షణమే ఆలయం వెలుపల పాదరక్షలు పెట్టేందుకు స్టాండ్ ఏర్పాటు చేయాలని, ఆలయ ఆవరణను టైల్స్ తో ఫ్లోరింగ్ చేయించాలని, ఆలయానికి వచ్చే భక్తులకు టాయిలెట్ ల సౌకర్యం కల్పించాలని నూతన కమిటీకి సూచించారు. ఈ ఆలయానికి రూ.28 లక్షల నిధులు ఉన్నాయని వాటితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి నిధులు చాలకపోతే ప్రయివేటు సంస్థల నుంచి సిజిఎఫ్ నిధులతోపాటు, దాతల సహకారం తీసుకొవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలతో పోల్చుకుంటే గన్నవరం నియోజకవర్గానికి నామినేటెడ్ పదవుల పంపకంలో తీరని అన్యాయం జరిగిందని ఇకముందు ప్రభుత్వం నియమించే కమిటీల్లో గన్నవరం నియోజకవర్గానికి ఎక్కువ పదవులు వచ్చేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని కూటమి శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఇతర నియోజకవర్గాల కన్నా గన్నవరం నియోజకవర్గం భిన్నమైందని ఇక్కడ పార్టీ శ్రేణులు ఎన్నో అరాచకాలు ఎదురొడ్డి నిలిచి పార్టీ కోసం కష్టపడి పని చేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని వీరికి నామినేటెడ్ పదవులు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ కు నామినేటెడ్ పోస్టు ఇవ్వటంలో జాప్యం జరిగిందన్నారు. పదవుల కోసం ఎదురు చూడకుండా పార్టీ కోసం కష్టపడుతున్న బండి రామకృష్ణను అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా పదవులు లభిస్తాయని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. వైసిపి నుంచి తనతో పాటు ఎంతోమంది పార్టీ మారారని మరి ఎవరికి నామినేటెడ్ పదవులు రాలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, డాక్టర్ దాసరి బాలవర్ధన్ రావు, గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, కూటమి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, బొప్పన హరికృష్ణ, నబిగాని కొండ, మాధవి, కుమారి, బొమ్మసాని అరుణ, అద్దేపల్లి సాంబూ, కొంగన రవి, గుజ్జర్లపూడి బాబురావు, ఫణి, శ్రీరామ్ తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ముందుగా యార్లగడ్డకు భారీ గజమాలతో నాయకులు స్వాగతం పలికారు.

# స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మారుమోగిన సీఎండీ లే అవుట్ ప్రాంగణం







## కంబాల ఆధ్వర్యంలో అంగరంగ, వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు, గురు స్వాములు

గోకవరం జన సముద్రం న్యూస్ నవంబర్ 09:

గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణం స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో భారీ మండపం, మీరమెట్లు కొలిపే విద్యుత్ కాంతులు, బానసంచా కాల్పులతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, కనుల పండుగగా జరిగింది. డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కుమార్ గురు స్వామి సమక్షంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా అయ్యప్ప స్వాములు, గురుస్వాములు తరలివచ్చారు. తొలిత కంబాల శ్రీనివాసరావు అయ్యప్ప స్వామి, వినాయక విగ్రహాలను తలపై పెడ్డుకొని ఊరేగిపుగా పూజ మండపం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం గురు స్వాములను కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి సత్కరించారు. కంబాల శ్రీనివాసరావు దంపతులు, ప్రసాద్ దంపతులు విఘ్నేశ్వర స్వామి పూజ కార్యక్రమం నిర్వహించి, పడిపూజను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పడిపూజ కార్యక్రమం ఈ ఏడాది ఎంతో వైభవంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మన ఆచారాలను పాటిస్తూ, సంస్కృతి, సాంప్రదాయాలను పరి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, యువత, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సింగరేణి సిఎండి పర్యటన,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9





జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను ఆదివారం రోజున సింగరేణి సంస్థ సీఎం డి ఎన్. బలరాం (ఇండియన్ రెవెన్యూ సర్వీస్), సింగరేణి సంస్థ డైరెక్టర్ఎం. తిరుమలరావు, సందర్శించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శనకు విచ్చేసిన సింగరేణి సంస్థ సిఎండి. ఎన్. బలరాం (ఇండియన్ రెవెన్యూ సర్వీస్), సింగరేణి డైరెక్టర్ ఎం. తిరుమల రావుకు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్ ఎం. నరసింహారావు పూల మొక్క అందించి స్వాగతం పలికారు, సింగరేణి సంస్థ సీఎం బలరాం (ఇండియన్ రెవెన్యూ సర్వీస్) జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది, అనంతరం నూతనంగా ఏర్పాటు చేస్తున్న 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, త్వరలో మూడో యూనిట్ కి సంబంధించిన భూమి పూజ ఉండబోతుందని, కాబట్టి అధికారులు అన్ని రకాల తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే మూడవ ప్లాంటును సకాలంలో పూర్తి చేసేలా ప్రణాళికలు చేయాలని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులకు సూచించారు, మిధునల ప్లాంట్ ను కూడా సందర్శించి నిర్మాణం పూర్తి చేసుకున్న గాని ప్రస్తుతం ట్రైలరింగ్ చేపడుతున్నారని మరికొద్ది రోజులలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని, నీటి బిందువు'జలసింధువు'అనే కార్యక్రమంలో భాగంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో నిర్మించిన నీటి గుంటలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్ నరసింహారావు, అధికారులు మదన్మోహన్, శ్రీనివాస్, పంతుల, మోహన్ సింగ్ పాల్గొన్నారు

# పెరికిడులో కార్తీక శోభ: శ్రీ ముక్తేశ్వరాలయంలో ఘనంగా అన్న సమారాధన

పెరికిడు:నవంబర్ 9

జనసముద్రం ప్రతినిధి సురేష్





కార్తీక మాసం పురస్కరించుకుని పెరికిడు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ముక్తి కాంత సమేత శ్రీ ముక్తేశ్వరాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ మహా అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు పది వేల మందికి పైగా భక్తులు, పేద ప్రజలు అన్న ప్రసాదం స్వీకరించారు.

ముఖ్య అతిథి: ఈ కార్యక్రమానికి విజయ డైరీ చైర్మన్ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

పాల్గొన్న ప్రముఖులు: ఈ ధార్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి ప్రభుత్వం కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ మహా కార్యానికి అనేక మంది దాతలు ఉదారంగా విరాళాలు సమకూర్చారు. దాతల సహకారం, కమిటీ సభ్యుల నిరంతర కృషి ఫలితంగా అన్న సమారాధన కార్యక్రమం ఎలాంటి లోపం లేకుండా దిగ్విజయంగా జరిగింది.

కార్తీక మాసంలో నిర్వహించిన ఈ అన్న సమారాధన కార్యక్రమం పెరికిడు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, భక్తి భావాన్ని మరింత పెంచింది.

# రెండో FIR తో మరోసారి వెలుగులోకి ›చట్టం, కోర్టు, ఆదేశాలను తుంగలో తొక్కిన అత్తిలి శ్రీనివాసరావు

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్10



అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో ఇప్పటికే నిందితుడిగా ఉన్న అత్తిలి శ్రీనివాసరావు అలియాస్ చంటిబాబు, మరోసారి చట్టాన్ని సవాలు చేశాడు. కోర్టు విచారణలో ఉన్న ఆస్తి, షాపులు పై సెప్టెంబర్ 15న దాడి జరపడం, ధ్వంసానికి పాల్పడడం వంటి ఘటనలకు మహారాణిపేట పోలీస్ స్టేషన్లో రెండో ఎఫ్ఐఆర్ (నెం.145/25) నమోదైంది.ఏప్రిల్ 5 ఘటనకు సంబంధించి మొదటి కేసు (నెం.60/25) లో స్టేషన్ బెయిల్‌పై బయటకు వచ్చి హైకోర్టు తాత్కాలిక స్టే తెచ్చుకున్నా, ఆ ఆదేశాలను ఉల్లంఘించినట్టు జరిగిందని తెలియజేశారు.ఏసీపీ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ రెండు కేసులు గంభీరమైనవని, సాక్ష్యాలతో కూడిన చార్జ్‌షీట్‌ను త్వరలో కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. సీఐ దివాకర్ యాదవ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాలను ధిక్కరించడం తీవ్రమైన నేరమని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు.న్యాయవర్గాలు, స్థానికులు ఈ చర్యను చట్టం, న్యాయవ్యవస్థను అవమానించిన చర్యగా పేర్కొంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు “ఎవరైనా ఎంత ప్రభావం ఉన్నా చట్టం ముందు పెద్దవారు కారని రుజువవ్వాలి” అని డిమాండ్ చేస్తున్నారు,ఫిర్యాదుదారుడు అత్తిలి కార్తీక్ పోలీసుల అధికారులు సిపి, సీఐ, స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొమెర దుర్గారావు

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 9

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఏపి విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో వెంకటేశ్వర సినిమా హాల్ సెంటర్లో ని టిడిపి పార్టీ ఆఫీసు వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బూత్ ఇంఛార్జ్ లు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం అనంతపురం గంగమ్మ తల్లి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 9





లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అనంతపురం గంగమ్మ తల్లి అని పూజారి చెల్లు గంగన్న పేర్కొన్నారు ఆదివారం కావడంతో చుట్టుపక్కల మండలాల నుంచి, సుదూర ప్రాంతాల నుంచి, దగ్గరగా ఉన్న పల్లెల నుంచి గంగమ్మ భక్తులు ఉదయాన్నే ఆలయాన్ని చేరుకుని డప్పులు వాయిస్తూ గంగమ్మ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పసుపు కుంకుమతో, నైవేద్యంతో బోనాలు సమర్పించి జంతుబలులు ఇచ్చారు కొందరు అక్కడే వండుకొని బంధువులందరికీ వడ్డించుకుంటూ ఒక పండగ వాతావరణంలా గంగమ్మ జాతరలో గడిపారు ఆదివారం కావడంతో భక్తుల తాకిడి గంగమ్మ గుడికి ఎక్కువైందని పూజారి చెల్లు సురేంద్ర చెల్లు గంగాంజనేయులు, తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూజారులతోపాటు గంగమ్మ భక్తులు ఈ కార్యక్రమంలో పూజారులతోపాటు గంగమ్మ భక్తులువిరివిగా పాల్గొన్నారు

# చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 09



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు శ్రీమతి బి. శ్రీలత మార్గదర్శకత్వంలో, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్మెంట్), ఏలూరు శ్రీ కె.వి.ఎన్. ప్రభు కుమార్, మరియు జిల్లా ప్రొహిబిషన ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా ఏ. ఆవులయ్య పర్యవేక్షణలో, చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. అశోక్ మరియు సిబ్బంది సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు.దాడుల సందర్భంగా, లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన చిన్నం నాగమణి అనే మహిళను (04) బీరు సీసాలతో అదుపులోకి తీసుకుని, కె. గోకవరం గ్రామంలో కూడా అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు జరిపినప్పటికీ, ఎటువంటి మద్యం విక్రయాలు గుర్తించబడలేదు.

అలాగే, లింగపాలెం మండలం పరిధిలోని అన్ని లైసెన్సు కలిగిన మద్యం దుకాణాలను పరిశీలించి, సంబంధిత షాప్ యజమానులకు ఎక్సైజ్ శాఖ నియమావళి ప్రకారం వ్యాపారం నిర్వహించాలని, అన్ని మద్యం సీసాలను “ఏ.పీ. ఎక్సైజ్ సురక్షా” యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచనలను చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ. పి. అశోక్ తెలిపారు

# “మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా న్యాయ సేవల దినోత్సవ వేడుకలు”

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 9**

మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా న్యాయ సేవల దినోత్సవ వేడుకలు నవంబర్ 09 వ తేదీని పురస్కరించుకొని వినూత్నంగా న్యాయ సేవలపై ప్రచారం నిర్వహించడం జరిగింది ఎక్కడైతే, ఏ సమయంలోనైతే ప్రజాసమూహం గుమిగూడి ఉంటుందో ఆ ప్రాంతంలోనే ప్రజలలో న్యాయచైతనం కల్పించాలనే ఉద్దేశంతో ఈరోజు వాకింగ్ సెంటర్లను ఎంచుకొని అక్కడికి వెళ్లి ప్రజలలో ఉచితంగా లభించే న్యాయ సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు మహబూబాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మిత్రావాకర్స్ అసోసియేషన్, మరియు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్, ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సదస్సులో కాలోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో మరియు కాళోజీ విగ్రహం వద్ద నిర్వహించిన సదస్సులో మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన పారాలీగల్ వాలంటీర్ను, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ మొదలైన వారితో ప్రత్యేక న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించడం జరిగింది. జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సీనియర్ న్యాయవాది మరియు మిత్ర వాకర్స్



అసోసియేషన్ సభ్యులైన రవీంద్ర గుప్తా మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారు అందిస్తున్న న్యాయ సేవలు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మరో సీనియర్ న్యాయవాది యాసాడి చెన్నమల్లారెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అయిన దాసరి నాగేశ్వరరావు మరియు జిల్లా కోర్టు మరియు ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయినా కొంపెల్లి వెంకటయ్య లు మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం ద్వారా న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని పేదలకు ఉచితంగా న్యాయవాదిని నియమించి తద్వారా వారు న్యాయాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలకు నిత్యజీవితంలో అవసరమయ్యే చట్టాలను పరిచయం చేసి తద్వారా వారు అవసరమైనప్పుడు ఉపయోగించుకునే విధంగా వారిలో న్యాయ చైతన్యం తీసుకురావడం, లోక్ అదాలత్ ల ద్వారా ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా సత్వర పరిష్కారం చేయడం, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా సామాజిక కుల పెద్దల సహాయంతో కేసులను పరిష్కరించడం, న్యాయ సేవల కేంద్రాల ద్వారా గ్రామాల్లో ప్రజలకు చట్టాల పట్ల న్యాయచైతన్యం కల్పించడం, కోర్టులో నిపుణులైన న్యాయవాదులచేత మీడియేషన్ సెంటర్ల ఏర్పాటు చేసి వారి ద్వారా ఇరుపక్షాల వారిని పిలిచి ఒక దగ్గర కూర్చోబెట్టి వారిద్దరిని కలిసిపోయే ప్రశాంత వాతావరణన్ని కల్పించి కేసులను రాజీచేయడం మరియు ఈనెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ గురించి వివరించి మీ మీ కేసులను ఆరోజు పరిష్కరించుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. ఈసందర్భంగా వక్తలు అనేక విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్, బుర్రా శ్రీనివాస్ గౌడ్, బూరుగు శ్రీనివాస్, కాటుకూరి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ బాద్యులు మల్లన్న, వాసుదేవ్, చందయ్య, ఉప్పల శ్రీనివాస్, వెంకటరెడ్డి, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ వాలంటీర్ పిట్టల రాము, మరియు పారాలీగల్ వాలంటీర్లు మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కామ్రేడ్.చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాటాలను ముందుకు తీసుకు వెలుదాం.

**•అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం.**

**•కామ్రేడ్.చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 9**

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో గల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆఫీసులో అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ )జిల్లా కార్యదర్శి బందపల్లి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ 1984 నవంబర్ 9న చంద్ర పుల్లారెడ్డి అమరత్వం పొందారు. భారత దేశం లో ప్రజల జీవనానికి



భూమి కీలకంగా ఉన్నది,అలాంటి భూమికోసం, భుక్తి కోసం,ఈదేశ విముక్తి కోసం అనేక ప్రజా ఉద్యమాలు జరిగాయి. దేశంలో దొరల గడీల పాలనలో ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో దొరల పాలనలో ప్రజలు అనేక దోపిడీలకు గురైనారు అని ఆయన అన్నారు. దేశంలో నగ్జల్బరి పోరాటం స్ఫూర్తితో తెలంగాణ శ్రీకాకుళ రైతాంగ పోరాటం,తెలంగాణ సాయుధ పోరాటాలు ముందుకు వచ్చాయని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాట పంథా వెలుగులో విప్లవ కారుల నాయకత్వంలో పది లక్షల ఎకరాలకు పైగా పోడు భూములు కొట్టించి ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర విప్లవ కారులకు ఉందని ఆయన అన్నారు. ఈపోరాట కాలంలో అనేక మంది విప్లవ కారులు ప్రభుత్వం, పోలీసు నిర్బంధంలో అమరత్వం పొందారు అని ఆయన అన్నారు. చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాటాలను ముందుకు తీసుకు వెళ్ళినప్పుడు మాత్రమే అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని ఆయన అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్.కె . మదార్.కే.భాస్కర్ రెడ్డి. పి ఓ డబ్ల్యు కవిత, హెచ్చు యాకయ్య,ఆరెం కోటమ్మ,దారావత్ సుమన్,శ్రీను,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అనుబంధ సంస్థ సంఘంహౌస్ పెయింటింగ్ అధ్యక్షుడు నాగుల్ మీరా ఆధ్వర్యంలో అనబత్తులశ్రీనుకు ఆర్థిక సహాయం

**జనసంద్రం న్యూస్ నవంబర్ 10 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**

హుజుర్నగర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం యొక్క కమిటీహుజుర్నగర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం యొక్క కమిటీ సభ్యులు అయిన అనబత్తుల శ్రీను గారు అనారోగ్య కారణంగా గత 20రోజులుగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. కాబట్టి ఈరోజు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు అనబత్తుల శ్రీను గారిని పరామర్శించిన 15రోజులకు సరిపడు నిత్యవసర సరుకులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, అమరాబోయిన నాగేంద్రబాబు, యామాల శ్రీను, తురక నరేష్, కొత్తపల్లి శ్రీను, శీలం సైదులు, దుండిగాల నారాయణ,




పెదకాసు సారయ్య, కాచవరపు నరేష్, చక్రాల నాగేశ్వరావు పాల్గొనడం జరిగింది. మన హుజుర్నగర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ లి సీఐటీయూ అనుబంధ సంఘం కార్మికుల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా కృషి చెయ్యడానికి ముందు ఉంటుంది సభ్యులు అయిన అనబత్తుల శ్రీను గారు అనారోగ్య కారణంగా గత 20రోజులుగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. కాబట్టి ఈరోజు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు అనబత్తుల శ్రీను గారిని పరామర్శించిన 15రోజులకు సరిపడు నిత్యవసర సరుకులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, అమరాబోయిన నాగేంద్రబాబు, యామాల శ్రీను, తురక నరేష్, కొత్తపల్లి శ్రీను, శీలం సైదులు, దుండిగాల నారాయణ, పెదకాసు సారయ్య, కాచవరపు నరేష్, చక్రాల నాగేశ్వరావు పాల్గొనడం జరిగింది.

మన హుజుర్నగర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు అనుబంధ సంఘం కార్మికుల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా కృషి చెయ్యడానికి ముందు ఉంటుంది

# నేషనల్ లీగల్ సర్వీసెస్ డే పై విద్యార్థులకు అవగాహన

**హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు- కోట వెంకట్**

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**

మధిర:నేషనల్ లీగల్ సర్వీసెస్ డే అవగాహన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు కోట వెంకట్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 9 న భారతదేశంలో నేషనల్ లీగల్ సర్వీసెస్ డే గా జరుపుకుంటారు.

లీగల్ సర్వీస్ అథారిటీ యాక్ట్, 1987 ఈ చట్టం రాజ్యసభ ద్వారా ఆమోదించబడింది, మరియు అది 9 నవంబర్ 1995 నుంచి అమలు చెందుతోంది. ఈ యాక్ట్ ద్వారా




నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ వంటి సంస్థలు ఏర్పడిపోయాయి, వీటివల్ల సామాజికంగా బలహీనమైన ప్రజలకు, ఆర్థికంగా ప్రజలకు న్యాయం చేరవేస్తుంది. “న్యాయ సర్వీసెస్ డే” ద్వారా ప్రతి పౌరుడు, ప్రత్యేకంగా వృద్ధులు,దళిత%-%ఆదివాసీ వర్గాలు, మహిళలు ఇదివరకు అందుకోలేని న్యాయ సహాయం గురించి అవగాహన పొందే అవకాశం కల్పిస్తుంది. న్యాయ సేవలు అందుబాటులో ఉండేలా చేయడం ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుంది. లక్షల మందికి ఫ్రీ లీగల్ ఏడ్ అందించబడుతుంది రాష్ట్రాలకు, జిల్లా,మండల, స్థాయిలకు న్యాయ సదుపాయాలు మరింత బలపడ్డాయని, గ్రామలలో న్యాయం ధోరణులు వంటివి పెరుగుతున్నాయని అన్నారు న్యాయ సహాయం అందకపోతే, ఆర్థికంగా బలహీనమైన వ్యక్తులు న్యాయ వ్యవస్థలో సమానంగా నిలబడలేరు. న్యాయ నిర్వాహక వ్యవస్థను మరింత ప్రజా విచారబద్ధంగా మార్చేందుకు ఇది ఒక ప్రయత్నం. వ్యక్తులు తమ హక్కుల గురించి అవగాహన పొందితే, అవి వినియోగించుకోవచ్చు. అని పత్రిక ముఖంగా తెలియజేశారు.

# గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ ఆశీస్సులు: కొత్త మల్లవల్లిలో షేక్ మీర్జావలి కుమార్తె వివాహం ఘనంగా జరిగింది

**మల్లవల్లి:నవంబర్ 9 జన సముద్రం ప్రతినిధి సురేష్**

బాపులపాడు మండలం, కొత్త మల్లవల్లి గ్రామానికి చెందిన షేక్ మీర్జావలి కుమార్తె వివాహ వేడుక నిన్న ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి గన్నవరం మాజీ శాసనసభ్యులు, డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ హాజరయ్యారు. నవ వధూవరులను ఆయన ప్రత్యేకంగా ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహబంధంలోకి



అడుగుపెట్టిన నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వంశీ మోహన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీర్జావలి కుటుంబ సభ్యులను పలకరించి, వివాహ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మాజీ శాసనసభ్యులు వంశీ మోహన్‌కు గ్రామ ప్రముఖులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీర్జావలి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వసతి ఉచిత భోజనం

## మానవసేవే మాధవసేవ

**ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ నవంబర్ 10**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద



నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉచితంగా వసతి పొందుటకు ఉచితంగా భోజన వసతి పొందుటకు గొప్ప అవకాశం కలగని అన్ని ప్రాంతాల వారు ఈ ఆశ్రమంలో ఉచితంగా చేరవచ్చని ఎలాంటి రూపాయి చెల్లించవలసిన అవసరం లేదని పూర్తిస్థాయిలో ఉచితంగా మానవసేవే మాధవసేవ మానవత్వం మన అందరిదీ అను నినాదం పైన కొనసాగుతున్నదని ప్రతి ఒక్కరూ సేవ అలవాటుగా మార్చుకొని మీ పరిసర ప్రాంతాలలో భిక్షాటకం చేస్తున్న వారిని మరియు పేదవారిని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో చేర్పించి మానవత్వం చాటుకోవాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు

2011 సంవత్సరము నుండి సేవే అలవాటుగా మార్చుకొని నిత్య సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ 136/2021 ఏ. పి. పి. టి. డి. డి. ఇ. ఏ ద్వారా రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నదని రిజిస్ట్రేషన్ బైలా నందు వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ఉచితంగా షెల్టర్ కల్పించే అవకాశం నిత్య సేవా అవకాశం కలదని ప్రతి ఒక్కరూ స్వయంగా సందర్శించి మీ ప్రాంతాలలో ఉన్న పేద వారిని భోజనానికి ఇబ్బంది పడుతున్న వారిని తల్లిదండ్రులు లేక జీవనం కొరకు ఇబ్బంది పడుతున్న వారిని కుటుంబ యజమాని దూరమై పిల్లలు ఆ కుటుంబ పిల్లల సంరక్షకులు ఇబ్బంది పడుతున్న వారు స్వయంగా ఆశ్రమం సందర్శించి ఆశ్రమంలో ఉచితంగా వసతి పొందుటకు శాశ్వత జీవనం కొనసాగుటకు గొప్ప అవకాశం కలదని ఆశ్రమం బృందం ప్రత్యేకంగా తెలిపారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9030068619,7382868619,9703105755,9440883354,8501005384.

# నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.09)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడ వాస్తవ్యులు మారబోయిన అఖిల సురేష్ ల నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. మరియు బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు మారబోయిన స్వాతి శంకర్ ల నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు. ఈ



వేడుకలో గృహప్రవేశ వేడుకల్లో బీబీనగర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ ఉపసర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల రామారావు గౌడ్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆల్వాల కాటం గౌడ్,ఎలిమినేటి శంకర్ రెడ్డి,మారబోయిన బలరాజ్,పంజాల గణేష్ గౌడ్,పేరబోయిన లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సర్కిల్ వద్ద రాంగ్‌రూట్ లో బస్సులు

## ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

## ప్రగతి రథ చక్రాలను సక్రమంగా నడిపించాలి

## ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించాలి

**జనసముద్రం న్యూస్ 09 నవంబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాంగ్‌రూట్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతున్నాయి. బస్టాండ్ పరిసరాల్లో సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు. శనివారం జరిగిన ఘటనలో స్థానికుడు నల్ల రాజిరెడ్డి తన ద్విచక్ర వాహనంపై యూ-టర్న్ తీసుకుంటుండగా, రాంగ్ రూట్‌లో వచ్చిన ఆర్టీసీ బస్సుతో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ సంఘటనపై రాజిరెడ్డి స్పందిస్తూ, “పలుమార్లు ఆర్టీసీ



అధికారులకు, ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదే నిర్లక్ష్యంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి” అని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులతో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేసిన ఆయన, ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత సంబంధిత అధికారులదేనని అన్నారు. కనీసం ఇప్పటి నుంచైనా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంతంలో రాంగ్‌రూట్ సమస్యను తక్షణమే పరిష్కరించి, ప్రతి బస్సు బస్టాండ్లో ప్రయాణికులను దింపి వెళ్లాలని, బయట నడిరోడ్డుపై ప్రయాణికులను దింపి వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్లో దింపే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని ఆయన వేడుకున్నారు.

